నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

మెడనొప్పి వేధిస్తుందా..

★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-00

WANTED

★Urgent Requirement Female Tele-callers in Corporate Banking, Finance Sector, Salary+Incentives. Job Location Hanamkonda. Cell: 8886188690
NTW-5680

★శ్రీ విజయలక్ష్మి వెజ్ – నాన్ వెజ్ పచ్చళ్ళు గ్రామాలలో సేల్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 30 వేలు+ ఉంటుంది. బైక్ తప్పనిసరి మండలానికి ఒకరు మాత్రమే ఆసక్తి గలవారు సంప్ర : 9030585133
KMM-00

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

WANTED TEACHERS

★Principal/ Incharge, P.E.T, Primary English Teacher, Contact/ Watsapp to 8790720106, 8688691056.
NTW-00

మీ ఆదాయం, మీ చేతుల్లో

★అందరు ఉన్న స్థితి నుండి ఉన్నతి స్థితికి చేరాలనుకునే వారికి శుభవార్త, పార్ట్/ ఫుల్ టైం పనిచేస్తూ నేలకు 50 వేల నుండి 1లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. సంప్ర: 9848931457.
NTW-13453

PLOT FOR SALE

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

HMDA అప్రూవ్డ్ ప్లాటు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

BUSINESS OFFER

★ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050

CHANGE OF NAME

★I, SHAZIA AFREEN, W/o. MOHAMMAD JAVEED of my minor son name as MOHD GULAM YAZDANI have changed my son name to MOHAMMAD ZUHAIB, S/o. MOHAMMAD JAVEED, R/o. H.No. 3-1-259, Kakatiya Colony, Hanamkonda, Hanumakonda Dist.-506001, T.S, Indian, and solemnly declare.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునిగినట్టే

- సీఎం కేసీఆర్ పాలనలోనే పల్లెలు, పట్టణాల్లో అభివృద్ధి వేగవంతం
- ఆశీర్వదిస్తే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా
- బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా

బచ్చన్నపేట, అక్టోబర్ 28 : కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మితే నట్టేట మునిగినట్టేనని, ఎన్ని కలొచ్చాయని గందరగోళపడకుండా బీఆర్ఎస్‌కు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తమ్మడపల్లి, చిన్న రామన్‌చర్ల, పోచన్నపేటలో ఆయన ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గాంధీజీ, అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రజలు, బీఆర్ఎస్ నేతలు, మహిళలు పల్లాకు ఘనస్వాగతం పలికారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజక వర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ నన్ను మీ వద్దకు పంపించారని తెలిపారు. ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. జనగామను మరో సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలకు ధీటుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఒకప్పుడు కరువుకు నిలయమైన జనగామ, బచ్చన్నపేట ప్రాంతాలు సీఎం కేసీఆర్ చేయూతతో గోదావరి జలాలు అందిసశ్యశామలం అయ్యాయని పల్లా రాజేశ్వర్‌రెడ్డి గుర్తు చేశారు. నేడు రెండు పంటలు పండుతున్నాయని, రైతుల సమస్యలు తీరాయన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా వ్యవసాయానికి నిరంతరం ఉచిత విద్యుత్ అందిస్తున్న సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా, పంటల రుణమాఫీ అమలు చేస్తున్నారని తెలిపారు.

కొడవటూరు ఆలయంలో సిద్ధేశ్వరస్వామికి పూజలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరాయన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే పేదలకు రూ.400కే వంటగ్యాస్ అందిస్తామన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకంలో మహిళలకు నెలకు రూ.3 వేలు ఇచ్చేందుకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పొందుపర్చామని ఆయన తెలిపారు. రైతుబంధు పథకాన్ని ఎకరానికి రూ.16 వేలకు పెంచుతామని, ఆసరా పింఛన్లను రూ.5 వేలకు పెంచేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. రైతుబీమా తరహాలో ప్రతి ఇంటికీ కేసీఆర్ బీమా పథకం అమలు చేస్తామన్నారు. ఆరు దశాబ్దాలు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పేదలకు చేసింది ఏమీలేదన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ ఇస్తుంటే కాంగ్రెస్ తాము అధికారంలోకి వస్తే 3 గంటలు ఇస్తామంటున్నారని దీనిపై ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులు నట్టేట మునగడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్ విజయానికి దోహపడుతాయన్నారు. ఇందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు.

జనగామను ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేస్తాం

నియోజకవర్గంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని పల్లా రాజేశ్వర్‌రెడ్డి పఅన్నారు. జనగామను ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ సహకారం తీసుకుంటామన్నారు. ఒకప్పుడు దుర్భిక్షం నెలకొన్న బచ్చన్నపేట నేడు జలాశయాల్లో నిండుగా జలాలతో కళకళలాడుతున్నదన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు మేకల కవితారాజు, గుర్రాల లలితానర్సిరెడ్డి, ఎండీ కలీల్‌ఆజాం, మామిడి అరుణఐలయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కనకయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, కామిడి సిద్ధారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఫిరోజ్, అరుణ, వేణుగోపాల్, బాల్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, కృష్ణంరాజు, మల్లేశం, స్వామి, మహేందర్‌రెడ్డి, సిద్దార్థ, ఐలయ్య, నరేందర్, ఉపేందర్, కరికె కరుణాకర్, జావీద్, షబ్బీర్, బాలకృష్ణ, భాస్కర్, కిష్టయ్య, కావ్యశ్రీరెడ్డి, బాపురెడ్డి, మల్లారెడ్డి, జోగిరెడ్డి, ఆజాం, వెంకటేశ్వర్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, రాజు, మధు, శ్రీనివాస్‌రెడ్డి, జనగామ ఎంపీపీ మేకల కళింగరాజు, మద్దూరు మండల నాయకులు మల్లేశం, మద్దికుంట రాధ, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నువ్వు తప్పకుండా గెలుస్తవు బిడ్డ..

- పింఛన్ డబ్బులు తీసుకో
- ఎన్నికల ప్రచారంలో పల్లాకు రూ.2016 అందించిన ముస్లిం మహిళ

బచ్చన్నపేట, అక్టోబర్ 28 : సీఎం కేసీఆర్ సార్ నెలనెలా నాకు పింఛన్ ఇస్తుండు. దీంతో హాయిగా నా అవసరాలు వెల్లదీసుకుంటున్నా. ఈ నెల వచ్చిన పింఛన్ డబ్బులు రూ.2016 తీసుకో బిడ్డా అని శనివారం మండలంలోని పోచన్నపేటలో ఓ ముస్లిం మహిళ ఖుర్షిద్‌జానీ జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఎన్నికల ఖర్చుల కోసం కానుకగా ఇచ్చారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా పోచన్నపేటలో మండల ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ తల్లీ ప్రచారంలో పాల్గొని పల్లాను దీవించారు. చేతికి దట్టీకట్టి ఆశీర్వదించారు. నీవు తప్పక గెలుస్తావ్ బిడ్డా.. కేసీఆర్ అందరికీ అన్నీ చేస్తుండు. ఆయన తరపున నువ్వు వచ్చావు మాకు సంతోషం బిడ్డా అంటూ అ వృద్ధురాలు పల్లాకు

పల్లా రాజేశ్వర్‌రెడ్డితో మాట్లాడుతున్న ఖుర్షిద్‌జానీ

భరోసా ఇచ్చింది. అదే విధంగా మరో వ్యక్తి మేకల లక్ష్మారెడ్డి వంద రూపాయలు పల్లాకు ఖర్చుల నిమిత్తం నగదు అందించారు. తప్పక గెలుస్తావ్ బేటా.. అంటూ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మామిడి అరుణ ఐలయ్య, బీఆర్ఎస్ నేతలు కాంసాని మహేందర్‌రెడ్డి, గూడ సిద్ధారెడ్డి, జూకంటి కిష్టయ్య, తుప్పతి భాస్కర్, సిద్దార్థ, బాలకృష్ణ, ఐలయ్య, షాబోద్దీన్, మమత, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పలలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

దేవరుప్పుల, అక్టోబర్ 28: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు శనివారం ప్రారంభించారు. అంతకు ముందు అభయాంజనేయ స్వామి ఆలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపును కాంక్షిస్తూ పూజలు చేశారు. ఉషాదయాకర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకుతోడు పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన కృషి విజయానికి దోహదపడుతాయన్నారు. పాలకుర్తిలో ప్రతిపక్షాలకు ఉనికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి, సొసైటీ చైర్మన్ లింగాల రమేశ్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ ఆదునూరి నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, మండల ఇన్‌చార్జి మనోహర్‌రావు, నరోత్తంరావు, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, ఏల సుందర్, కొల్లూరు సోమయ్య, కొత్త జలేందర్‌రెడ్డి, తీగల సత్తయ్య,

సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు

జోగు సోమనర్సయ్య, సుడిగెల హనుమంతు, కోతి ప్రవీణ్, ఇంటి మల్లారెడ్డి, వంగ అర్జున్, ఆకవరం నర్సింహారెడ్డి , బిళ్ల యాదవరెడ్డి, గోలి ఉప్పల్‌రెడ్డి, బూత్కూరు అశోక్‌రెడ్డి, మొల్గూరి రమేశ్, ఆయా గ్రామాల సర్పంచులు ఈదునూరి రమాదేవి, మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, వర్రె మధు, గోపాల్దాస్ మల్లేశ్, బజ్జూరి అశోక్, గేమానాయక్, శంకర్‌నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మైదం జోగేశ్వర్, కుతాటి నర్సింహులు, తాటిపల్లి మహేశ్, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ కోతి పద్మ, నాయకులు జేరిపోతుల సాయిలు, తోట కూరి కిష్టయ్య, దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, నవీన్‌నాయక్, మాచర్ల బాబు, కృష్ణ, భూక్యా జనార్ధన్ పాల్గొన్నారు

రూ.లక్షా 15 వేలు సీజ్

కొడకండ్ల, అక్టోబర్ 28 : మండలంలోని గిర్నితండా ఎక్స్ రోడ్డు చెక్ పోస్టు వద్ద శనివారం పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రూ.లక్షా 15 వేలు పట్టుబడ్డాయని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. జనగామకు చెందిన రైస్‌మిల్లు యాజమాని సీహెచ్ దయాకర్ రెడ్డి తన వద్ద పనిచేసే ఉద్యోగులకు వేతనాలు చెల్లించేందుకు నగదు తీసుకెళ్తున్నాని తెలిపారని ఎస్సై వివరించారు. దీనిపై త్రిసభ్య కమిటీకి రెఫర్ చేసినట్లు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

నెక్కొండ, అక్టోబర్ 28: మండలంలోని అప్పల్‌రావుపేటకు చెందిన వడ్డె హర్షవర్ధన్(19) రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు శనివారం రైల్వే పోలీసులు తెలిపారు. హర్షవర్ధన్ పదో తరగతి 2000-21లో ఫెయిలయ్యాడు. దీంతో ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. శనివారం శవపంచనామా చేసి మృతదేహాన్ని అప్పగించారు.